## పులివెందల ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్ల భర్తీ



పులివెందల కదిలించే వార్త మే 03:
పులివెందలబి ఆర్టీసీ డిపోలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు 'ఆన్ కాల్ డ్రైవర్ల' భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియ జేస్తూసంస్థ అవసరాల దృష్ట్యా ఈ నియామకాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.దరఖాస్తుదారులకు కనీసం 21 ఏళ్ల వయస్సు నిండి ఉండ్డి హెవీ డ్రైవింగ్ లైసెన్స్ పొంది కనీసం 18 నెలల అనుభవం తప్పనిసరి ఉండాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు మే 7, 2026 (గురువారం) లోపు తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని పులివెందల ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం నందు?మరిన్ని వివరాలకు సంప్రదించాలన్నారు.ఈ నియామక ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే 7382867972 నెంబర్‌ను సంప్రదించాలని డీఎం సూచించారు.

## వికలాంగులు కాదు - విభిన్న ప్రతిభావంతులు.

### - పదవతరగతి ఫలితాల్లో దివ్యాంగుల ఉత్తమ ప్రతిభ





పులివెందుల కదిలించే వార్త మే 3
ఇటీవల వెలువరించిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి హైస్కూలులోని సెకండరీ భవిత సెంటర్ లో చదువుకుంటూ, ఈఏడాది పదవతరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన ఇద్దరు మానసిక దివ్యాశీగులైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ఉత్తీర్ణులైనట్లు దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు. లిబ్రాహ్మణవల్లి గ్రామానికి చెందిన చశీడ్లూరు దీపికారెడ్డి, ఇప్పట్ల గ్రామానికి చెందిన మేడిశెట్టి వెంకటహర్ష అనే దివ్యాంగులైన విద్యార్థులు బ్రాహ్మణపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉన్న సెకండరీ భవిత సెంటర్ లో చదువుకుంటూ, పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో సహాయకుని ( స్క్రైబ్ ) ద్వారా పరీక్షలకు హాజరై, మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్న సకలాంగులైన విద్యార్థులతో సమానంగా, విభిన్నప్రతి భావంతు లైన ఈవిద్యార్థులు ప్రత్యేక విద్యాబోధన ద్వారా ఉత్తీర్ణత సాధించడం పట్ల జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ రమణమూర్తి, బ్రాహ్మణపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రఘునాథరెడ్డి తదితరులు ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ విద్యుత్ సరఫరా లో అంతరాయానికి సహకరించండి

### - వేముల విద్యుత్ శాఖ అధికారి

వేముల కదిలించే వార్త మే 3
వేముల మండల పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరా లో అంతరాయానికి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమే నెల 4 సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు వేముల సబ్‌స్టేషన్ పరిధిలోని శేషన్నగారిపల్లె ఫీడర్ లోని ప్రాంతాలలో 11 కేవీ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుంది.కావున విద్యుత్ వినియోగదారులు,ముఖ్యంగా రైతులు,ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈలి వేముల శ్రీనివాసులు తెలిపారు.

## అందుబాటులోకి మ్యాంగో డిజిటల్ ప్రింటింగ్.



కడప మే 3 కదిలించే వార్త
కడప నగరం కోపరేటివ్ కాలనీలోని అందుబాటులోకి మ్యాంగో డిజిటల్ ప్రింటింగ్ వచ్చిందని యజమాని సుబ్బరాయుడు తెలిపాడు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మన్సూర్ ఆలీ ఖాన్, జనసేన పార్టీ నాయకుడు జీ.విరమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధికమైన ప్రింటింగ్ మిషన్ ఉండడం సంతోషమని 24 అవర్స్ నగర వాసులు అందుబాటులో ఉంటాయని ఫ్లెక్సీ ప్రింటింగ్ ఫోటో ఫ్రేమ్స్ రోల్ అఫ్ స్టాండ్ విస్టింగ్ కార్డ్స్ హోల్డింగ్స్ లైటింగ్ బోర్డ్స్ పాంప్లెట్స్ అనేక రకాల ప్రింటింగులు ఉంటాయని ప్రజలు వినియోగించుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, లక్ష్మీ నరసింహ, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి వచ్చి యువకుడు మృత్యువాత



సింహాద్రిపురం కదిలించే వార్త మే 03:
సింహాద్రిపురం మండల పరిధిలోని దిద్దెకుంట గ్రామంలో ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి ఒక యువకుడు మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితేమృతుడు తాడిపత్రి పట్టణానికి చెందిన వల్లేపు హరి (20)గా గుర్తించారు.?పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, తాడిపత్రికి చెందిన వల్లేపు హరి,తండ్రి రామాంజనేయులు,దిద్దెకుంట గ్రామంలో జరుగుతున్న ఒక ఫంక్షన్‌కు హాజర య్యేందుకు వచ్చారు.ఈ క్రమంలో అక్కడ ఉన్న ఒక నీటి గుంత వద్దకు వెళ్లగా,ప్రమాద వశాత్తు అందులో పడిపోయారు. హరికి ఈత రాకపోవడంతో నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పులివెందుల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. లైఫ్ బాయ్,రోప్స్ మరియు పాతాళ భైరవి వంటి రెస్క్యూ పరికరాల సహాయంతో సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.?తీవ్ర ప్రయత్నాల తర్వాత యువకుడి మృతదేహాన్ని నీటి నుండి బయటకు తీసి,తదుపరి చర్యల నిమిత్తం పోలీసులకు స్వాధీనం చేశారు. ఈ సహాయక చర్యల్లో పులివెందుల ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి,లీడింగ్ ఫైర్ మాన్ జగన్నాథరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ బుజ్జిబాబు, ఫైర్ మాన్ సూర్యనారాయణ రెడ్డి,హోంగార్డులు జై సింహారెడ్డి,జాన్ కుమారు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.శుభకార్యానికి వచ్చి యువకుడు మృత్యువాత పడటంతో తాడిపత్రి మరియు దిద్దెకుంట గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత

### - అసాంఘిక కార్యక్రమాల అణిచివేతకు ప్రజలు సహకరించాలి

### - పులివెందుల అర్బన్ సీఐ శ్రీరాం



పులివెందుల కదిలించే వార్త మే 3
ప్రజా హక్కుల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తామని, అసాంఘిక కార్యక్రమాల అణిచివేతలో ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని పులివెందుల అర్బన్ సిఐ శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల అర్బన్ స్టేషన్ నందు వివిధ సమస్యల పరిష్కారం కోసం తనను ఆశ్రయించినటువంటి ప్రజలకు భరోసా కల్పిస్తూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని వాటి సంరక్షణలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలను అణిచివేయడానికి బాధ్యత గల పౌరులు ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి మంచి సమాజ నిర్మాణానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఒడుగుల కార్యక్రమం

### - కాంగ్రెస్ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్



కడప మే 3 కదిలించే వార్త
కడప నగరం బైపాస్‌లోని బీడీ కాలనీ మక్కా మసీదు నందు మక్కా మసీదు మదరసా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఒడుగుల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా దాదాపు 60 మందికి కడప రవీంద్ర నగర్‌కు చెందిన డాక్టర్ ఎజాజ్ అహ్మద్ బృందం సహకారంతో ఉచిత ఒడుగులు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ , డివిజన్ ఇంచార్జ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై తమ చేతుల మీదుగా ఒడుగులు చేయించుకున్న వారికి గోధుమపిండి, పాలు, బ్రెడ్, విసనకర్ర, జ్యూస్, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్‌లు ఫజ్లుల్లా, హాజీ, సుబ్రహ్మణ్యం, కరీం, మహబూబ్ బాషా, సయ్యద్ అన్వర్, షోయబ్, సులేమాన్, మురాద్, ఆరిఫ్, నజీర్ ఖాన్ పాల్గొన్నారు.అలాగే మక్కా మసీదు ఇమామ్ షేక్ నూరుల్లా, సయ్యద్ సమీవుల్లా (మున్నా), ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్ భాష, ట్రెజరర్ షేక్ రంతు భాష, మౌలానా హుస్సేన్, లజ్నతుల్ ఉలూమా సెక్రటరీ ఎం.డి. అలీ రాషాది, మక్బూల్, ఖాజాపీర్, సాదక్, గైబు సాబ్, గౌసా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతరలో ఘనంగా ఎద్దుల పోటీలు



కడప మే 3 కదిలించే వార్త
కడప నగరం పొట్లంపల్లె లో శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆదివారం ఘనంగా ఎద్దుల పోటీలు పాలకొండ దేవస్థానం చైర్మన్ బుర్రి రెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎద్దుల పోటీలలో వివిధ జిల్లాల నుంచి పాల్గొన్నారు. రాజులు పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు తగిన బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ దొనకొండ గంగమ్మ తల్లి జాతరను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు కోరారు. ఈ జాతరలో తల్లి ఆశీస్సులు పొందాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టా శివారెడ్డి,గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు





పులివెందుల కదిలించే వార్త అర్బన్ మే 3 పులివెందుల పట్టణంలో అమ్మవారు ఎక్కువగా ఉన్నందున, అమ్మవారిని చల్లబరిచేందుకు చల్ల బోనం సమర్పించుటకు దేవర కమిటీ పిలుపు మేరకు మహిళలు భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు సమర్పించారు. పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం దగ్గర నుంచి బ్యాండ్ వాయిద్యాలతో మహిళలు మట్టికుండలో నైవేద్యం నెత్తిన పెట్టుకొని పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా అంకాలమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకొని అంకాలమ్మ తల్లికి చల్ల బోనాలు సమర్పించారు. అనంతరం బంగారు బజార్ లో ఉన్న నడివీధి పెద్దమ్మ తల్లి, అలవలపాడు రోడ్డులో ఉన్న పోలేరమ్మ తల్లి, అలాగే రిజిస్టర్ కార్యాలయశీ,రోటరీ పురం లో ఉన్న గంగమ్మ తల్లి లకు మహిళలు భక్తిశ్రద్ధలతో చల్ల బోనాలు సమర్పించారు. పట్టణంలో ప్రజలకు అమ్మవారు ఎక్కువగా పోస్తున్నడంతో అమ్మవార్లకు చల్ల బోనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దేవర కమిటీ సభ్యులు తెలిపారు. చల్ల బోనం కార్యక్రమం నిర్వహించడం వల్ల అమ్మవారు శాంతించడం జరుగుతుందని ఒక నమ్మకమని వారు తెలిపారు. చల్ల బోనం సమర్పిస్తుండడంతో పట్టణంలో జంతుబలులు నిషేధించామన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ కుమారుడి వివాహ వేడుకలు

### - హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు





కూడేరు, కదిలించే వార్త మే 3: ఎంపీపీ నారాయణరెడ్డి–లీలావతి కుమారుడు యశ్వంత్ రెడ్డి వివాహం కీర్తితో ఆదివారం అనంతపురంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది .ఈ వివాహ వేడుకలకు జిల్లాలోని రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు హాజరయ్యారు . యశ్వంత్ రెడ్డి –కీర్తి లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన వారిలో జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ , ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ కుమార్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి తోపాటు మండలానికి చెందిన పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..

## నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో డాక్టర్. హరీష్



వేంపల్లె కదిలించే వార్త మే 03
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్ పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ నగరం, జుబ్లీహిల్స్ లోని ఓ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల ఇన్చార్జ్ డాక్టర్ హరీష్ పాల్గొన్నారు. అనంతరం పౌరసరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిశారు. అలాగే వీరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కడప నాయకులు జీవి. రమణ పాల్గొన్నారు.

# పెళ్లి సందడిలో తులసి రెడ్డి.



వేముల కదిలించే వార్త మే 03
వేముల మండలం చాగలేరుకు చెందిన వధువు ఝాన్సీ కి,లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల గ్రామానికి చెందిన వరుడు ప్రసాదుల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. వీరి మళ్లి పెళ్లి కార్యక్రమం ఆదివారం వేముల మండలం చాగలేరులో సాంప్రదాయ బద్ధంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే పవిత్రమైనదని,ఈ బంధానికి పెళ్లి చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.




కళ్యాణదుర్గం కదిలించే వార్త మే 3
కంబదూరు మండలం ఐపార్సపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ కుమారుడు ప్రసన్న కుమార్ చైతన్య వివాహానికి టిడిపి సీనియర్ నాయకులు ఉన్నాం మారుతి చౌదరి పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించి ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గరికపాటి సురేష్ జల్లేపల్లి బాబు పాపం పల్లి గడ్డం రామాంజనేయులు దాసరి గొల్ల గోపి తదితరులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు

## మీ క్రెడిట్ కార్డును వాడకుండా అలాగే ఉంచితే ఏమవుతుంది? తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు!




జతీవంఆ్ ఋతీఃః: క్రెడిట్ కార్డును చాలా కాలం పాటు ఉపయోగించకపోతే ఏమి జరుగుతుందో తెలుసా? ఆర్థిక సంస్థలు రుణాలు ఇచ్చేటప్పుడు వ్యక్తుల క్రెడిట్ స్కోరు, క్రెడిట్ రిపోర్ట్‌ను చూస్తాయి. మంచి క్రెడిట్ స్కోరును కలిగి ఉండటానికి, క్రెడిట్ కార్డు నిర్వహణ, రుణ..జతీవంఆ్ ఋతీఃః: మీ క్రెడిట్ కార్డును వాడకుండా అలాగే ఉంచితే ఏమవుతుంది? తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు! చాలామంది క్రెడిట్ కార్డు తీసుకున్న తర్వాత వాడకుండా ఉండలేరు. కొందరు మాత్రం దాన్ని వాడకుండా కేవలం అత్యవసర పరిస్థితుల కోసం లేదా అదనపు కార్డుగా అలాగే ఉంచుతుంటారు. అయితే ఇలా ఎక్కువ కాలం కార్డును వాడకపోవడం వల్ల కొన్ని ముఖ్యమైన పరిణామాలు ఉంటాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇది కూడా చదవండి: ×అఎఋఅ ఇఅశ్రీఋఎం: రైలు టికెట్ లేదా? అర్జెంట్‌గా వెళ్లాలా? టికెట్ లేకుండానే రైలు ఎక్కవచ్చు.. రైల్వే రూల్స్ ఇవే!క్రెడిట్ కార్డు వాడకపోతే ఏం జరుగుతుంది?కార్డు క్లోజ్ అయ్యే అవకాశం: ఆర్‌బీఐ (=దీ×) నిబంధనల ప్రకారం, ఒక క్రెడిట్ కార్డును ఒక ఏడాది కంటే ఎక్కువ కాలం పాటు ఎటువంటి లావాదేవీల కోసం వాడకపోతే, బ్యాంకులు ఆ కార్డును క్లోజ్ చేయవచ్చు. అయితే ఇలా చేసే ముందు బ్యాంకు మీకు 30 రోజుల సమయం ఇస్తున్నట్లు సమాచారం అందిస్తుంది.క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం: మీ పాత కార్డును వాడకపోవడం వల్ల మీ 'క్రెడిట్ హిస్టరీ' నిడివి తగ్గిపోవచ్చు. క్రెడిట్ స్కోర్ లెక్కించేటప్పుడు మీరు ఎంత కాలం నుండి కార్డు వాడుతున్నారనేది కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కార్డు క్లోజ్ అయితే మీ స్కోర్ స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది.

# బోగాదెమ్మ తల్లి తిరునాళ్లలో పాల్గొన్న తులసి రెడ్డి.



వీరపునాయినిపల్లి కదిలించే వార్త మే 03 వీరపునాయునిపల్లి మండలం, అనిమెల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ బోగాదెమ్మ తల్లి తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరుగుతోంది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు ఆదివారం భోగాదెమ్మ తిరునాళ్లలో పాల్గొన్నారు. అనిమెల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ నర్రెడ్డి మురళీధర్ రెడ్డి,,ఆయన కుటుంబ సభ్యులు తులసి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తిరునాళ్లు,పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపాలని,మనుషుల మధ్య అభిమానాలు, ఆప్యాయతలు, అనుబంధాలు పెంచడంలో ఇవి ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు.

# జర్నలిస్టు లక్ష్మీనారాయణపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**- కడప జిల్లా మీడియా విభాగం వైస్ ప్రెసిడెంట్ గోసల ఆంజనేయులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 03
అనంతపురం జిల్లా పట్టణంలోని మనం దినపత్రిక జర్నలిస్టు లక్ష్మీనారాయణ పై దాడి చేసిన గీతం కాలేజ్ కరస్పాండెంట్ మనిషా నాయర్ ను మరియు ఆమె అనుచరులను వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు మరియు హత్యాయత్నం కేసు వారిపై నమోదు చేయాలని కడప జిల్లా మీడియా విభాగం వైస్ ప్రెసిడెంట్ గోసల ఆంజనేయులు హెచ్చరించారు. గీతం కాలేజీ కరస్పాండెంట్ మనిషా చేసినటువంటి దారుణం సమాజంలో తలదించుకునేలా ఉందని మనిషా నాయర్ అనంతపురం పట్టణంలోని మనం దిన పత్రిక లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల సమక్షంలో సభ్య సమాజం తలదించుకునేటువంటి మాటలను వారి కుటుంబం ఎదురుగ లక్ష్మీనారాయణపై నోటికి వచ్చినట్లు దుర్భాషలాడడం. పాత్రికేయుడు తో ఆమె కాళ్ళు పట్టించుకోవడం దారుణమని అన్నారు. ఒక జర్నలిస్టు వార్త ప్రచురించారు అంటే వార్తకు తగ్గ సమాచారం అతనితో ఉంటేనే వార్తను ప్రచురిస్తారని అంతేకాకుండా ఆమె కు అన్యాయం జరిగి ఉంటే అనంతపురం మా ప్రెస్ క్లబ్ కు వెళ్లి అతని పైన ఫిర్యాదు చేయడం కానీ, అక్కడ ఉన్నటువంటి స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ చేయడం కానీ. లేక న్యాయస్థానాన్ని సంప్రదించి ఉంటే బాగుండేదని . అయితే మనిషా నాయర్ చట్టం తన చేతుల్లోకి తీసుకొని అతన్ని ఇంటికి వెళ్లి అతనిపై దాడి చేయడం సరికాదని ఆమెపై మండిపడ్డారు. గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీషా నాయర్ ను మరియు ఆమె వెంట వచ్చిన వారి పైన కూడా వెంటనే అరెస్టు చేసి ఆమెపై ఎస్సీ, ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని మాట్లాడారు. మనం దినపత్రిక లక్ష్మీనారాయణ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరుతున్నాము.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల యూనియన్ సంఘాలతో పాటు సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీ తరపున మరియు దళిత సంఘాలతో కలిసి నిరసనకు పిలుపునిస్తామని మీడియా విభాగం తరపున తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో ప్రజా సంకల్ప వేదిక రాజకీయ విభాగపు జిల్లా ప్రెసిడెంట్ గంగయ్య, పిజిఆర్ కడప జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్, మండల ప్రెసిడెంట్ చిన్న ఓబులేష్, రైతువిభాగం మండల ప్రెసిడెంట్ అన్నెం రెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- మండల కార్యాలయాల్లో తహసిల్దార్లు ఎంపీడీవోలు ఇతర మండల అధికారులు వినతులు స్వీకరిస్తారు**

**- ఆర్డీవో కార్యాలయాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని స్వీకరిస్తారు**

**- ఎండ తీవ్రత దృష్ట్యా అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టరేట్ కు రావాలి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 3 మే
తిరుపతి జిల్లాలోఈ నెల 4 వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పి జీ ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాలయాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినితలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించవచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ.ఖజూ.గ్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# రైలు టికెట్ లేదా? అర్జెంట్‌గా వెళ్లాలా? టికెట్ లేకుండానే రైలు ఎక్కవచ్చు.. రైల్వే రూల్స్ ఇవే!

అర్జెంట్‌గా వెళ్లాలా? టికెట్ లేకుండానే రైలు ఎక్కవచ్చు.. రైల్వే రూల్స్ మీకు తెలుసా..? సాధారణంగా టికెట్ లేకుండా రైలు ప్రయాణం నేరం. కానీ, అత్యవసర సమయాల్లో టికెట్ తీసుకునే సమయం లేనప్పుడు భారతీయ రైల్వే ఒక.. ఆఖరి నిమిషంలో హడావిడి. మీరు ఎలాంటి ప్రణాళిక లేకుండా అకస్మాత్తుగా ప్రయాణించాల్సి రావచ్చు. ఈలోగా మీ దగ్గర టికెట్ ఉండదు. ఆ సమయంలో టికెట్ కొనడానికి సమయం ఉండదు. ఈలోగా మీరు టికెట్ లేకుండా రైలు ఎక్కితే, మీకు భారీ జరిమానా విధించవచ్చు. కానీ, రైల్వే (ఇండియన్ రైల్వేస్)కు కొన్ని ప్రత్యేక నియమాలు ఉన్నాయి. వాటి ప్రకారం మీరు టికెట్ కొనకుండానే రైలు ఎక్కవచ్చు. ఆ అవకాశం ఎక్కడ, ఎలా పొందాలి? రైల్వే నియమాలు ఏమిటో తెలుసుకుందాం.కొత్త రైల్వే నిబంధనలు:రైల్వే నిబంధనల ప్రకారం.. మీ వద్ద తప్పనిసరిగా ప్లాట్‌ఫాం టిక్కెట్ ఉండాలనే విషయం తెలిసిందే. ప్లాట్‌ఫాం టిక్కెట్ కేవలం ప్రవేశ టిక్కెట్ మాత్రమే కాదు. మీరు ఏ స్టేషన్ నుండి ప్రయాణిస్తున్నారో తెలిపే రుజువుగా ఇది పనిచేస్తుంది. స్టేషన్ నుండి మీ చివరి గమ్యస్థానం వరకు ఛార్జీని లెక్కించడానికి ఖఊ ఈ టిక్కెట్‌ను ఉపయోగిస్తారు. ఛార్జీ చెల్లించిన తర్వాత ఖఊ చెల్లుబాటు అయ్యే రసీదును జారీ చేస్తారు. ఇది రైల్వే నిబంధనల ప్రకారం మీ ప్రయాణాన్ని చెల్లుబాటు అయ్యేలా చేస్తుంది.ఇది కూడా చదవండి: ఐమీఖీ: డీమార్ట్ బంపర్ ఆఫర్స్.. వేసవి సెలవుల షాపింగ్ ఇక మీ బడ్జెట్‌లోనే.. ఒకటి కొంటే ఒకటి ఉచితం!ఇవి కూడా చదవండిరైలు ఆలస్యమైనందుకు ప్రయాణికుడికి రూ.1.25 లక్షలు చెల్లించిన రైల్వే
అయితే ఖఊ టిక్కెట్ బుక్ చేసుకోవడం ద్వారా మీకు రిజర్వ్ సీటు లభిస్తుందనే హామీ లేదు. సీట్ల కేటాయింపు పూర్తిగా టీటీఈ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. సీటు అందుబాటులో ఉంటే మీకు సీటు లభించవచ్చు. లేకపోతే మీరు జనరల్ కంపార్ట్‌మెంట్‌కు వెళ్లవలసి రావచ్చు. ఒకవేళ మీకు రిజర్వ్ సీటు లేదా కంపార్ట్‌మెంట్ లభించకపోయినా, రైలు టిక్కెట్ ఖరారు అవుతుంది.

### టీటీఈ మీ నుండి ఎంత వసూలు చేస్తారు?

ప్రయాణికులు తమ గమ్యస్థానం వరకు టిక్కెట్టు పూర్తి ఛార్జీని చెల్లించాలి. అలాగే చెల్లుబాటు అయ్యే టిక్కెట్టు లేకుండా రైలు ఎక్కితే రూ.250 వరకు జరిమానా విధించవచ్చు. ఈ జరిమానా ఒక సాధారణ నియమం. ఈ జరిమానాలో మీరు ప్రయాణించే స్టేషన్ నుంచి దిగాల్సిన స్టేషన్ వరకు ఉండే ఛార్జీని బట్టి ఉంటుందని గుర్తించుకోండి.

### గుర్తించుకోవాల్సిన విషయాలు:

ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ కేవలం రెండు గంటలకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని ప్రయాణికులు గుర్తుంచుకోవాలి. అలాగే మీరు స్వచ్ఛందంగా టీటీఈకి తెలియజేస్తేనే ఈ నియమం వర్తిస్తుంది. తెలియజేయకుండా పట్టుబడితే, మరింత కఠినమైన జరిమానాలు విధించబడవచ్చు. అత్యవసర పరిస్థితుల కారణంగా ప్రయాణ సమయంలో చివరి నిమిషంలో టిక్కెట్ బుక్ చేసుకోలేని వారికి మాత్రమే ఈ ప్రత్యేక ఏర్పాటు వర్తిస్తుంది.ఇది కూడా చదవండి: పీఎం కిసాన్ 23వ విడత ఎప్పుడు? రూ.2,000 మీ అకౌంట్‌లో పడాలంటే ఈ పనులు తప్పనిసరి! సాధారణంగా టికెట్ లేకుండా రైలు ప్రయాణం నేరం. కానీ, అత్యవసర సమయాల్లో టికెట్ తీసుకునే సమయం లేనప్పుడు భారతీయ రైల్వే ఒక ప్రత్యేక నిబంధనను అందుబాటులోకి తెచ్చింది. ఈ నియమం కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పనికివస్తుంది. వీలైనంత వరకు ఐఆర్‌సీటీసీ యాప్ లేదా కౌంటర్ ద్వారా ముందే టికెట్ తీసుకోవడం సురక్షితం.అయితే ఖఊ టిక్కెట్ బుక్ చేసుకోవడం ద్వారా మీకు రిజర్వ్ సీటు లభిస్తుందనే హామీ లేదు. సీట్ల కేటాయింపు పూర్తిగా టీటీఈ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. సీటు అందుబాటులో ఉంటే మీకు సీటు లభించవచ్చు. లేకపోతే మీరు జనరల్ కంపార్ట్‌మెంట్‌కు వెళ్లవలసి రావచ్చు. ఒకవేళ మీకు రిజర్వ్



సీటు లేదా కంపార్ట్‌మెంట్ లభించకపోయినా, రైలు టిక్కెట్ ఖరారు అవుతుంది.

### టీటీఈ మీ నుండి ఎంత వసూలు చేస్తారు?

ప్రయాణికులు తమ గమ్యస్థానం వరకు టిక్కెట్టు పూర్తి ఛార్జీని చెల్లించాలి. అలాగే చెల్లుబాటు అయ్యే టిక్కెట్టు లేకుండా రైలు ఎక్కితే రూ.250 వరకు జరిమానా విధించవచ్చు. ఈ జరిమానా ఒక సాధారణ నియమం. ఈ జరిమానాలో మీరు ప్రయాణించే స్టేషన్ నుంచి దిగాల్సిన స్టేషన్ వరకు ఉండే ఛార్జీని బట్టి ఉంటుందని గుర్తించుకోండి.

### గుర్తించుకోవాల్సిన విషయాలు:

ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ కేవలం రెండు గంటలకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని ప్రయాణికులు గుర్తుంచుకోవాలి. అలాగే మీరు స్వచ్ఛందంగా టీటీఈకి తెలియజేస్తేనే ఈ నియమం వర్తిస్తుంది. తెలియజేయకుండా పట్టుబడితే, మరింత కఠినమైన జరిమానాలు విధించబడవచ్చు. అత్యవసర పరిస్థితుల కారణంగా ప్రయాణ సమయంలో చివరి నిమిషంలో టిక్కెట్ బుక్ చేసుకోలేని వారికి మాత్రమే ఈ ప్రత్యేక ఏర్పాటు వర్తిస్తుంది.ఇది కూడా చదవండి: పీఎం కిసాన్ 23వ విడత ఎప్పుడు? రూ.2,000 మీ అకౌంట్‌లో పడాలంటే ఈ పనులు తప్పనిసరి! సాధారణంగా టికెట్ లేకుండా రైలు ప్రయాణం నేరం. కానీ, అత్యవసర సమయాల్లో టికెట్ తీసుకునే సమయం లేనప్పుడు భారతీయ రైల్వే ఒక ప్రత్యేక నిబంధనను అందుబాటులోకి తెచ్చింది. ఈ నియమం కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పనికివస్తుంది. వీలైనంత వరకు ఐఆర్‌సీటీసీ యాప్ లేదా కౌంటర్ ద్వారా ముందే టికెట్ తీసుకోవడం సురక్షితం.

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో



నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ! బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఆస్త్రష్ట్ర-జూతీవంంబతీవ ఏశీఎ-జూతీవంంఆశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (క్రాతీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఫ్రీతీఎవవఎ క్రాతీబష్ణబతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలిసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

# మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

# రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి.

# ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ప్రావతీంశీఆఖ్రీ ాశీఆఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి.




డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ఎవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,

# కమల్ అమృత్ వాణి- 124 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం ప్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచు తుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ
## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు





సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.

## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన
## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ా% జట్టు టీమిండియా %ా% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ౖ౦జింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ా% జట్టు టీమిండియా %ా% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరిలో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చేసిన తీరుతో భారత శిబిరంలో ఆందోళన మొదలైంది.దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇండియా కెప్టెన్ జితేష్ శర్మ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనితో ఫైనల్లో అడుగుపెట్టాలంటే టీమిండియా ముందు 195 పరుగుల భారీ లక్ష్యం ఉంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు ఓపెనర్లు హబీబుర్ రెహమాన్ సోహన్, జిషాన్ ఆలం మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ కలిసి 43 పరుగుల భాగస్వామ్యం అందించిన తర్వాత, భారత పేసర్ గుర్జప్నీత్ సింగ్ తొలి వికెట్ (జిషాన్ ఆలం) పడగొట్టి భారత్‌కు తొలి ఊరటనిచ్చాడు. 76 పరుగుల వద్ద జవాద్ అబ్రార్ (13) ఔట్ అవ్వడం, ఆ తర్వాత కెప్టెన్ అక్బర్ అలీ, అబు వంటి మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ త్వరగా పెవిలియన్ చేరడంతో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ కొంత తడబడింది.

# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..
# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్




రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

## 6,6,6,6,6,6 సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు





రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ా% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్.సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్‌కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్‌దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.6,6,6,6,6,6%ౌ%సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ా% జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ా% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు.

## కోల్‌కతా పిచ్ చెత్త.. గౌహతి పిచ్ నా ఫేవరెట్.. కెప్టెన్ పంత్ ఇంకా ఏం చెప్పాడంటే?



భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. "ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది" అని పంత్ భావోద్వేగంగా చెప్పారు.పిచ్ గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. "పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా బ్యాటింగ్‌కు ఇది బాగా అనుకూలించే అవకాశం ఉంది. కొన్ని రోజుల తర్వాత పిచ్ టర్న్ అయ్యే అవకాశం ఉంది. కానీ నా ఉద్దేశంలో ఇది ఒక మంచి టెస్ట్ మ్యాచ్‌గా ఉంటుంది"



# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ప్చ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.

**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య రానేరాదు. అప్పుడే అధరాలు.. పొడిగాలులను తట్టుకుని మృదువుగా, కాంతివంతంగా ఉంటాయి.

# అరబిక్ కాంతులు

ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.









# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ

**రోగ నిరోధక శక్తి వృద్ధి**

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్ పెంపు**

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణశక్తికి ఊతం**

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**మెదడు ఆరోగ్యం**

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు**

# వివాదాస్పద భవంతి



పోలండ్‌లోని నోటెకా అభయారణ్యంలో ఈ భవంతి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. నదిలో కృత్రిమ దీవిని ఏర్పాటు చేసుకుని, దానిపై మధ్యయుగాల శైలిలో దాదాపు ఎనిమిదేళ్లుగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించిన వివరాలు ఇప్పటికీ పూర్తిగా ఎవరికీ తెలియవు. ఎవరు ఎందుకు ఈ భవంతిని నిర్మిస్తున్నారనే దానిపై అనేక వదంతులు ప్రచారంలో ఉన్నాయి. ఈ భవంతి నిర్మాణాన్ని 2015లో ప్రారంభించారు. దీని నిర్మాణం దాదాపు పూర్తయ్యే దశలో ఉంది. ఇది 2025 నాటికి పూర్తి కాగలదని అంచనా. అభయారణ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ భవంతి గురించి జనాలకు కొంత ఆలస్యంగా తెలిసింది. దీనిపై స్థానిక పర్యావరణవేత్తలు గగ్గోలు చేయడంతో 2020లో ఏడుగురు కార్మికులను అదుపులోకి తీసుకున్నారు. ఏళ్ల తరబడి నిర్మాణం సాగుతున్నా, దీనిపై పట్టించుకోనందుకు స్థానిక గవర్నర్‌కు పదవి ఊడింది.

అయినా, ఈ భవంతి నిర్మాణం వెనుక ఎవరు ఉన్నారనేది మాత్రం స్పష్టంగా బయటపడలేదు. ఈ పరిణామాల తర్వాత కూడా ఈ భవంతి నిర్మాణం యథా ప్రకారం కొనసాగుతూనే ఉంది. ఈ భవంతి నిర్మాణానికి దాదాపు 75 మిలియన్ పౌండ్లు (రూ.78.94 కోట్లు) ఖర్చవుతుందని ఒక అంచనా. ఈ భవంతి నిర్మాణం వెనుక జాన్ కుల్సిక్ అనే పోలిష్ కోటీశ్వరుడు ఉన్నట్లు ఒక వదంతి ప్రచారంలో ఉంది.

నిజానికి అతడు ఈ నిర్మాణం ప్రారంభించే నాటికే 2015లో మరణించాడు. అయితే, తాను జీవించి ఉండగానే, మరణించినట్లు ప్రచారం చేసుకుని, తెరవెనుక ఉండి ఈ నిర్మాణం కొనసాగిస్తున్నాడనే ప్రచారం బలంగా ఉంది. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయడానికి పోలిష్ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, అవేవీ నెరవేరలేదు. అలాగే ఈ నిర్మాణం వెనుక ఎవరున్నారో, దీనిని ఏ ఉద్దేశంతో నిర్మిస్తున్నారో ఇప్పటి వరకు బయటపడకపోవడమే ఆశ్చర్యకరం.

# 2023లో గూగుల్‌లో అత్యధికంగా ఏ ఫుడ్ కోసం వెతికారో తెలుసా?



ఈ ఏడాది ముగింపు దశకు చేరుకుంది. మరికొన్ని రోజుల్లోనే 2024లో అడుగు పెట్టబోతున్నాం. కొత్త ఏడాదికి స్వాగతం పలకడానికి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 2023లో ఫ్యాషన్, బ్యూటీ, ఫుడ్ విషయంలో అనేక కొత్త ట్రెండ్స్ వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫుడ్ రెసిపిల్లోనూ వెరైటీ ప్రయోగాలెన్నో చూశాం. అలా 2023లో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన 10 ఆహార పదార్థాలుఏంటో చూసేద్దాం.



**మిల్లెట్స్**

2023 సంవత్సరంలో గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన ఆహార పదార్థాల్లో మిల్లెట్స్? పేరు ముందుంది. మిల్లెట్స్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు తెలుసుకోవడానికి నెటిజన్లు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపించారు. దీనికి ప్రధాన కారణం.. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, ఐక్యరాజ్యసమితి 2023ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడమే.

**అవకాడో**

అవకాడో ఒక అమెరికన్ ఫ్రూట్. దీన్ని తెలుగులో వెన్నపండు అంటారు. గూగుల్‌లో అత్యధికంగా వెతిక ఆహార పదార్థాల్లో అవకాడో ఒకటి. అవకాడలో విటమిన్లు, ఖనిజాలు, పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫ్రూట్‌కి బాగా డిమాండ్ ఉంది. అరటిపండు కంటే అవోకాడోలో ఎక్కువ పొటాషియం ఉంది. అవకాడో తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ నుంచి డిన్నర్ వరకు అవకాడోను పలు స్మూతీల్లో, సలాడ్స్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇది కాస్త కాస్ట్‌లీ అయినప్పటికీ అవకాడోలోని పోషకాలు, హెల్తీ ఫ్యాట్ ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ కారణంగానే గూగుల్ మోస్ట్ సెర్చ్‌డ్ ఫుడ్ ఐటెమ్స్‌లో ఒకటిగా నిలిచింది.

**మటన్ రోగన్ జోష్**

గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేసిన ఫుడ్ ఐటమ్స్‌లో మటన్ రోగన్ జోష్ మూడో స్థానం దక్కించుకుంది. ఇది పాపులర్ కశ్మీరీ వంటకం. నాన్ లేదా రైస్‌తో తినే ఈ స్పైసీ ఫుడ్‌కు మంచి ఆదరణ ఉంది. ఈ ఏడాది ఎక్కవుగా సెర్చ్ చేసిన టాప్-3 ఐటెం ఇది.

**కతి రోల్స్**

2023లో గూగుల్‌లో ఎక్కువగా వెతికిన ఆహార పదార్థాల్లో కతి రోల్స్ నాలుగో స్థానంలో నిలిచింది. కోల్‌కతాలోని పాపులర్ స్ట్రీట్‌ఫుడ్స్‌లో ఇది ఒకటి. రోల్స్‌లో స్టఫింగ్ కోసం వెజ్ లేదా నాన్‌వెజ్‌ను ఎంచుకోవచ్చు. వీటిని చట్నీ లేదా సాస్‌తో వడ్డిస్తారు.

**టిన్ట్ ఫిష్**

చేపల్లో ప్రోటీన్, ఒమేగా-2 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయన్న విషయం తెలిసిందే. 2023లో ఎక్కువగా సెర్చ్ చేసిన వంటకాల్లో టిన్ట్ ఫిష్ కూడా ఉంది. సలాడ్,శాండ్‌విచ్, పాస్తా,,క్యాస్రోల్ వంటకాల్లో ఎక్కువగా టిన్ట్ ఫిష్‌ను ఉపయోగిస్తారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710